తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 269 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 8 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## నేడు భేటీకానున్న తెలంగాణ కేబినెట్

**నెల రోజుల పాలన, 6 గ్యారెంటీల అమలుపై చర్చించే అవకాశం**



.. వివరాలు 2లో

## ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ పై బిఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం

**ఈసీకి లేఖ రాసేందుకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్**




.. వివరాలు 2లో

## లోక్‌సభ ఎన్నికల కోసం తెలంగాణ బీజేపీ కసరత్తు

**గెలుపే లక్ష్యంగా వ్యూహారచన చేస్తోన్న బీజేపి**



.. వివరాలు 2లో

## కాళేశ్వరం అవినీతి విచారణకు కాలయాపన ఎందుకు

**బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ**



.. వివరాలు 2లో



# ఊరిస్తున్న నామినేటెడ్ పోస్టులు

## భారీ సంఖ్యలో ఊరిస్తున్న కీలక పదవులు

- అంతే సంఖ్యలో ఆశపెట్టుకున్న నేతలు
- ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్ పదవులకు ద్వితీయ శ్రేణి నేతల పోటీ
- 54 కార్పొరేషన్లు.. 33 గ్రంథాలయ సంస్థలు
- ఇవిగాక పలు ఆలయాల పాలకమండళ్లు
- అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున హామీలు

2లో..

# రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన అక్రమ నియామక ఆరోపణలు

**జెన్ కోలో ఏఈ అక్రమ నియామకం అంటూ జోరుగా ప్రచారం**

**విషయంపై స్పందించిన మాజీ ఎంపి బోయినపల్లి వినోద్**

**ఇంటిపేరు ఒకటైతే బంధుత్వం ఎలా అవుతుందని ఆగ్రహం వ్యక్తం**




తెలంగాణ బ్యూరో, జనవరి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ జెన్ కోలో దాదాపు 25 మంది అక్రమంగా ఉద్యోగం సంపాదించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇందుకు సంబంధించి పలుమార్లు సమాచార హక్కు చట్టం కింద అధికారులను కోరినా వారు అభ్యర్థులకు సరైన సమాధానం ఇవ్వలేదని తెలుస్తోంది. 2017 మే 30న జెన్ కో పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో

మిగతా 2 లో



2లో..

# ప్రజల కోసం పార్టీలకతీతంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

**స్పష్టం చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

## నిర్లక్ష్యం వహిస్తే ట్రాన్స్ఫర్లు ఉండవు.. ఇంటికి పోవడమే



- ఇబ్బందులు కలగకుండా మేడారం జాతర నిర్వహిస్తాం
- రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (అనసూయ)

వివరాలు 2లో..



2లో..

## కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ దంపతులు

## టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఐపీఎస్ కే.రమేశ్

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**



.. వివరాలు 2లో

# ఊరిస్తున్న నామినేటెడ్ పోస్టులు

తెలంగాణ బ్యూరో, జనవరి 07 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ పట్టాలెక్కించింది. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యకు దాదాపు సమానంగా ఉండే ఛైర్మన్, ఇతర నామినేటెడ్ పోస్టుల కోసం పార్టీలో పెద్ద సంఖ్యలోనే ఆశావహులు కాచుకుని కూర్చున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ మాట విని, టికెట్ రాకపోయినా అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేసినవారికి తొలి ప్రాధాన్యం ఇస్తారన్న చర్చ నడుస్తున్నది. మొదటగా ఇద్దరు గవర్నర్ కోటా రెండు ఎమ్మెల్సీలు, ఇద్దరు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కోసం ఆశావహులు కాంగ్రెస్‌లో భారీగానే ఉన్నారు. అటు కార్పొరేషన్ల ఛైర్మన్ల పదవుల కోసం కూడా నేతల జాబితా చాలానే ఉంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టికెట్ల కేటాయింపులో భాగంగా సర్దుబాట్లు, బుజ్జగింపుల క్రమంలో పలువురు నేతలకు నామినేటెడ్ పదవుల ఆశ చూపారు. ఇప్పుడు పార్టీ అధికారంలోకి వచ్చిందున తమకు నామినేటెడ్ పదవుల యోగం కల్పించాలని వారు సీఎం రేవంత్‌రెడ్డిపైన ఒత్తిడి పెంచుతున్నారు. ఒకవైపు లోక్‌సభ ఎన్నికలు ముంచుకువస్తున్న నేపథ్యంలో ఆలోపే వీలైనన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా పార్టీలో అసంతృప్తి అనేది లేకుండా చూడాలన్న ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ నెలాఖరులోగానే వీలైనన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తారని సమాచారం. ఇప్పటికే అధిష్ఠానంతో చర్చ ఇప్పటికే నామినేటెడ్ పదవుల భర్తీకి సంబంధించి రాష్ట్ర, కేంద్ర నాయకత్వాలతో చర్చించిన రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థులు, కార్పొరేషన్ల ఛైర్మన్ల అభ్యర్థుల ఎంపికపై అంతర్గత కసరత్తులో నిమగ్నమయ్యారని తెలుస్తున్నది. ముఖ్యంగా కార్పొరేషన ఛైర్మన్ల కోసం సొంత పార్టీలో సిఫారసుల ఒత్తిడి అధికంగా ఉండటం.. అసెంబ్లీ ఎన్నికల వేళ టికెట్ ఆశావహులకు ఇచ్చిన మాట అమలు చేయడం వంటి ఒత్తిళ్ల మధ్య రేవంత్‌రెడ్డి నామినేటెడ్ పోస్టుల భర్తీకి గట్టి కసరత్తే చేయాల్సి వస్తున్నదని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి.

**ఎమ్మెల్సీలపై స్పష్టత..**

కార్పొరేషన్లపై మథనం గవర్నర్ కోటా ఎమ్మెల్యేలకు సంబంధించి అభ్యర్థుల ఖరారులో ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డికి స్పష్టతతో ఉన్నారని సమాచారం. రెండింటిలో ఒకటి టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఇవ్వనున్నట్లుగా తెలుస్తున్నది. మరొక స్థానానికి అందెశ్రీ పేరు పరిశీలనలో ఉందని చెబుతున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తీన్మార్ మల్లన్న పేరు పరిశీలనలో ఉందని సమాచారం. రెండు ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ స్థానాలకు అద్దంకి దయాకర్, చిన్నారెడ్డి, పటేల్ రమేశ్‌రెడ్డి, సంపత్, మధుయాష్కిగౌడ్, షబ్బీర్ అలీ, ఫిరోజ్‌ఖాన్, అజారుద్దీన్ వంటి వారి పేర్లు పరిశీలనలో ఉన్నాయని సమాచారం. మంత్రివర్గ విస్తరణను లోక్‌సభ ఎన్నికల్లోగానే చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్న నేపథ్యంలో క్యాబినెట్‌లోకి తీసుకునే వారినే ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీలు నియమించే అవకాశాలు ఉన్నాయని



చెబుతున్నారు. సామాజిక సమీకరణలు కూడా ముఖ్యం కానున్నాయి. 29న జరుగనున్న ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను రెండు సీట్లకు వేర్వేరుగా నిర్వహిస్తే రెండు స్థానాలూ కాంగ్రెస్ హస్తగతం కానున్నాయి. లేదంటే అసెంబ్లీలో బలాబలాల మేరకు బీఆరెస్‌కు ఒక సీటు దక్కనుంది. వందల మందికి అవకాశం రాష్ట్రంలో 54 కార్పొరేషన్ల ఛైర్మన్‌లను, డైరక్టర్లను, 33 జిల్లాల గ్రంథాలయ సంస్థల ఛైర్మన్లు, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తొలగించింది. దీంతో ఇప్పుడు ఈ పదవులన్నింటినీ భర్తీ చేయనుండటంతో కాంగ్రెస్ ఆశావహులు వాటిపై భారీ ఆశలే పెట్టుకున్నారు. ముఖ్యంగా 54 కార్పొరేషన్ల ఛైర్మన్లపై ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఎన్నికల్లో టికెట్లు ఆశించిన ద్వితీయ శ్రేణి నాయకులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. యాదాద్రి సహా రాష్ట్రంలోని పలు దేవాలయాలకు పాలక మండళ్లను నియమించాల్సివుంది. దేవాలయ పాలక మండళ్ల భర్తీ ద్వారా కూడా మరికొందరికి పదవుల భాగ్యం దక్కనుంది. రాష్ట్రంలో భద్రాచలం సీతా రామచంద్ర స్వామి, వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి, యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి, బాసర జ్ఞాన సరస్వతి, కీసరగుట్ట క్షీరరామలింగేశ్వరస్వామి, ఉజ్జయిని మహంకాళి, సమ్మక్క సారలమ్మ, కొమురవెల్లి మల్లికార్జున, కురవి వీరభద్రస్వామితో పాటు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవసానం తదితరాలు ప్రముఖమైనవి. వీటితో పాటు చిన్నచిన్న దేవాలయాలు కూడా చాలనే ఉన్నాయి. అలాగే మార్కెట్ కమిటీ పాలక మండళ్లను కూడా భర్తీ చేయాల్సివుంది. రైతు సమన్వయ సమితి రాష్ట్ర, జిల్లా అధ్యక్షులను నియమించాల్సివుంది. రైతు సమితిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందో లేదోనన్నదానిపై స్పష్టత లేదు. ఇకపోతే రెండేళ్ల కాలపరిమితితో ఉండే ఛైర్మన్ పదవుతో పాటు డైరక్టర్ పోస్టులను భర్తీ చేసిన పక్షంలో ఐదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండు దఫాలుగా రెండు పాలక వర్గాలకు అవకాశం కల్పించడం సాధ్యమవుతుంది. ఈ నేపథ్యంలో నామినేటెడ్ పోస్టుల భర్తీని త్వరిత గతిన పూర్తి చేసి పార్టీ నాయకులను సంతృప్తి పరిచినట్లయితే వారు లోక్‌సభ సహా స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నది. సహకార సంఘాలపై నజర్ జనవరి 31తో పంచాయతీ సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుంది. పంచాయతీ ఎన్నికలను లోక్ సభ ఎన్నికలకు ముందు నిర్వహిస్తారా లేక పర్సన్ ఇంచార్జ్‌లుగా అవకాశమిస్తారా ఈ రెండూ కాకుండా స్పెషల్ ఆఫీసర్ల పాలన నడిపిస్తారా అన్నది తేలాల్సివుంది. పంచాయతీ ఎన్నికలు ఒక పక్క అలా ఉండగానే లోక్‌సభ ఎన్నికలు రానున్నాయి. ఆ వెంటనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సివుంది. వీటితో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికలు, డీసీసీబీ ఛైర్మన్ల ఎన్నికలు, చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాల్సివుంది. వీటిన్నింటిలో అధికార కాంగ్రెస్ క్షేత్ర స్థాయిలో ప్రతిపక్ష బీఆరెస్‌తో గట్టిపోటీనే ఎదుర్కోవాల్సివుంటుంది. ఆయా ఎన్నికల్లో నెగ్గాలంటే ఒకవైపు పాలన పరంగా ప్రభుత్వం సముచిత నిర్ణయాలు తీసుకోవడంతో పాటు ఇంకోవైపు పార్టీ కోణంలో పదవుల సర్దుబాటు, ఆయా ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. దీంతో త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ పూర్తి చేయాలన్న ప్రతిపాదనకు కాంగ్రెస్ నాయకత్వం మొగ్గు చూపుతున్నది.

## నేడు భేటీకానున్న తెలంగాణ కేబినెట్

తెలంగాణ బ్యూరో, జనవరి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ ఈ నెల 8న (సోమవారం) భేటీ కానుంది. నెల రోజుల పాలన, 6 గ్యారెంటీల అమలుపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కాగా, వాటి ప్రాసెస్ సహా అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కార్యాచరణ రూపొందించడం సహా పలు కీలక అంశాలపైనా మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం. తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఆదివారానికి (జనవరి 7) సరిగ్గా 30 రోజులు పూర్తైంది. పదవీ బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే ఇచ్చిన హామీల్లో రెండింటిని ప్రభుత్వం అమలు చేసింది. 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం బీమా మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచింది. మిగిలిన గ్యారెంటీల అమలు కోసం 'ప్రజాపాలన' ద్వారా దరఖాస్తులు స్వీకరించింది. గ్రామాల్లో గ్రామ సభలు, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. గడేడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకూ 8 రోజుల పాటు ఈ ప్రక్రియ జరగ్గా.. మొత్తం 1,24,85,383 అర్జీలు వచ్చాయి. అన్ని దరఖాస్తుల ఎంట్రీని ఈ నెల 17 నాటికి పూర్తి చేసి.. అనంతరం అర్హతను బట్టి ఆయా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేసేలా మంత్రివర్గం సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వంద రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులంతా స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగానే కేబినెట్ భేటీలో చర్చ జరిగే అవకాశం ఉంది. ఇవే కాక టీఎస్ పీఎస్సీ ప్రక్షాళన, ఉద్యోగాల భర్తీ, ఇతర ముఖ్యాంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. మరోవైపు, సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి 30 రోజులు పూర్తైన సందర్భంగా రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఈ నెల రోజుల ప్రస్థానం తృప్తినిచ్చిందని.. పాలన ఉజ్వల భవిత వైపునకు అడుగులు వేస్తోందని అన్నారు. 'సంకెళ్లను తెంచి, స్వేచ్ఛను పంచి జనం ఆకాంక్షలను నిజం చేస్తూ సాగిన ఈ నెల రోజుల ప్రస్థానం తృప్తినిచ్చింది. సేవకులమే తప్ప పాలకులం కాదన్న మాట నిలబెట్టుకుంటూ.. పాలనను ప్రజలకు చేరువ చేస్తూ.. అన్నగా నేనున్నానని హామీ ఇస్తూ జరిగిన నెల రోజుల ప్రయాణం కొత్త అనుభూతిని ఇచ్చింది. పారిశ్రామిక వృద్ధికి పెద్దపీట వేస్తూ, చైతన్యపు తెలంగాణ కోసం పట్టుదలతో సాగిన ఈ నెల రోజుల పాలన బాధ్యతగా సాగింది. రేవంతన్నగా నన్ను గుండెల్లో పెట్టుకున్న తెలంగాణ గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఇక ముందు కూడా నా బాధ్యత నిర్వర్తిస్తా - మీ రేవంతన్న అంటూ ట్వీట్ చేశారు.

## ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్‌పై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం

తెలంగాణ బ్యూరో, జనవరి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఎన్నికల షెడ్యూల్ పై బీఆర్ఎస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలకు వేరువేరుగా షెడ్యూల్ ఇవ్వడంపై అభ్యంతరం తెలిపింది. ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాలని భావిస్తోంది. ఈ లేఖ గురించి బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, హైకోర్టు న్యాయమూర్తి భరత్ తో చర్చిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం ఆరు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటిలో రెండు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు, రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు, ఒకటి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉంది. ఆరు స్థానాల్లో నలుగురు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలుగా గెలుపొందడంతో నాలుగు స్థానాలు ఖాళీ అయ్యాయి. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీలు అయిన పాడి కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కడియం శ్రీహరి స్టేషన్ ఘన్ పూర్ నుంచి గెలుపొందారు. ఇక స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణ రెడ్డి కల్వకుర్తి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇప్పుడు ఈ నాలుగు స్థానాలు ఖాళీ కాగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. ప్రస్తుతం బలాలు బట్టి కాంగ్రెస్, బీఆర్ఎస్ చెరో స్థానం దక్కే అవకాశం ఉంది. ఒకే ఎన్నిక నిర్వహించకుండా రెండు ఎన్నికలు నిర్వహించడంలో అంతర్యమేంటని ప్రశ్నించారు బీఆర్ఎస్ నేత బోయినపల్లి వినోద్ కుమార్ ప్రశ్నించారు. ఒకే రోజున ఒకే నోటిఫికేషన్ ద్వారా కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీలుగా ఎన్నికైయ్యారని వినోద్ గుర్తు చేశారు. కానీ ఈ ఇద్దరి స్థానంలో కొత్త వారిని ఎన్నుకునేందుకు వేర్వేరుగా షెడ్యూల్ ఇవ్వడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. గతంలో ఢిల్లీ, తమిళనాడులో అలానే చేశారని వినోద్ రావు పేర్కొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల కోసం తెలంగాణ బీజేపీ కసరత్తు

హైదరాబాద్, జనవరి 07 (తీన్మార్ న్యూస్): రాబోవు లోక్‌సభ ఎన్నికల కోసం తెలంగాణ బీజేపీ కసరత్త ప్రారంభించింది. లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహారచన చేస్తోంది. ఇందులో భాగంగానే పార్లమెంట్ ఎన్నికల వరకు చేయాల్సిన పనులపై పది కమిటీలను బీజేపీ వేసింది. వివరాల ప్రకారం బీజేపీ తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల సారథిగా కిషన్‌రెడ్డి ఉన్నారు. ఇక, ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల కోసం పది కమిటీలను బీజేపీ వేసింది. పది కమిటీలతో కిషన్‌రెడ్డి నేడు, రేపు సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో తరుణ్‌చుగ్, సునీల్ బన్సల్ పాల్గొననున్నారు. మరోవైపు, బీజేపీ మళ్లీ చేరికల సమన్వయ కమిటీని వేసింది. ఇక, చేరికల కమిటీలో బండి సంజయ్, ఈటల రాజేందర్ ఉన్నారు. ఇక, కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ఎన్నికల కమిటీ ఏర్పాటైంది. ఈ ఎన్నికల కమిటీలో ఎంపీ లక్ష్మణ్, ఎంపీ బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, తరుణ్‌చుగ్, సునీల్ బన్సల్ ఉన్నారు. అయితే, ఈరోజు ఉదయం 11 గంటలకు రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో కమిటీల సమావేశాలు జరుగనున్నాయి.

## కాళేశ్వరం అవినీతి విచారణకు కాలయాపన ఎందుకు

తెలంగాణ బ్యూరో, జనవరి 07 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ అధికారంలో లేనప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై చాలా సందర్భాల్లో మాట్లాడారని, అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తడం లేదని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై వెంటనే సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సిట్టింగ్ జడ్జితో విచారణ అంటే కాలయాపన చేసే యోచనగా కనిపిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని తెలిపారు. ఇచ్చిన అన్ని హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాష్ట్రానికి తప్పకుండా వస్తాయని డీకే అరుణ పేర్కొన్నారు.

## ప్రజల కోసం పార్టీలకతీతంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

తెలంగాణ బ్యూరో, జనవరి 07 (తీన్మార్ న్యూస్): ఆత్మగౌరవంతో సాధించుకున్న తెలంగాణను ధనిక రాష్ట్రంగా సోనియా గాంధీ అప్పగిస్తే గత పాలకులు రూ.లక్షల కోట్ల అప్పులు మిగి ల్చారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మండిపడ్డారు. అయినప్పటికీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ప్రజల కోసం పార్టీలకతీతంగా ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసిన రోజునే మహిళలకు ఉచిత బస్సుప్ర యాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంచడం ద్వారా రెండు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. అయితే, కొందరు ఆరు గ్యారంటీలు అమలు కాకుంటే బాగుండాలని కోరుకుంటున్నా వారి కోరిక నెరవేరదని బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి భట్టి ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదని చెబుతూ, కరెంట్ కావాలా కాంగ్రెస్ కావాలా అని బీఆర్ఎస్ అడిగితే ప్రజలు మాత్రం కరెంట్‌తో పాటు కాంగ్రెస్ కూడా కావాలని తీర్పునిచ్చారని అన్నారు. ఎన్ని కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ రాజ్యాన్ని తెస్తామని తెలిపారు. పదేళ్లు పాలించిన వారు నెల కాక ముందే తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గత పాలకులు ఎన్ని అప్పులు చేశారు, రాష్ట్రాన్ని ఎలా తాకట్టు పెట్టారో చెప్పేందుకే శ్వేత పత్రాలను విడుదల చేశామని తెలిపారు. కాగా, గత ప్రభుత్వం ఉద్యోగులకు 20వ తేదీ వరకు జీతా లు ఇవ్వలేదని, తాము 5వ తేదీలోపు ఇచ్చామని, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతామని భట్టి వెల్లడించారు. విద్యుత్ రంగంపై రూ.లక్ష కోట్లు అప్పుల భారం ఉన్నా 24 గంటల కరెంట్ ఇస్తామని, ప్రతీ మండలంలో అత్యున్నతస్థాయి పాఠశాలలు ఏర్పాటుచేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మామునూరులోని తాగునీటి ప్రాజెక్టు వద్ద మిషన్ భగీరథ, ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశాల్లో కలెక్టర్ గౌతమ్, సీపీ సునీల్‌దత్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ దంపతులు

హైదరాబాద్, జనవరి 07 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుని మాజీ గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ దంపతులు ఆదివారం పరామర్శించారు. బంజారాహిల్స్‌లోని కేసీఆర్ నివాసానికి వచ్చిన నరసింహన్ దంపతులకు మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు స్వాగతం పలికారు. కేసీఆర్‌ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి నరసింహన్ దంపతులు అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతో నరసింహన్ దంపతులు కాసేపు మాట్లాడారు. కాగా కేసీఆర్ గత నెలలో బాత్రూమ్‌లో జారిపడడంతో తుంటి ఎముక విరిగింది. దాంతో యశోద ఆస్పత్రి వైద్యులు ఆయనకు సర్జరీ చేసి నాలుగు వారాల విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అప్పటి నుంచి ఆయన నందినగర్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు ఆయనను పరామర్శించేందుకు బంజారాహిల్స్‌లోని కేసీఆర్‌కి నివాసానికి వస్తున్నారు. గురువారం ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి కూడా కేసీఆర్‌ను పరామర్శించి వెళ్లిన విషయం తెలిసిందే.

## నిర్లక్ష్యం వహిస్తే ట్రాన్స్ఫర్లు ఉండవు.. ఇంటికి పోవడమే

తెలంగాణ బ్యూరో, జనవరి 07 (తీన్మార్ న్యూస్): మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. జాతరలో జరిగే పనుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ట్రాన్స్ఫర్లు ఉండవు కానీ ఇంటికి పోవడం ఖాయమని అధికారులను మంత్రి సీతక్క హెచ్చరించారు. ఆదివాసి సాంప్రదాయానికి ఎలాంటి ఆటంకం కలవకుండా, వనదేవతల పూజా విధానానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరను నిర్వహిస్తామని మంత్రి అన్నారు. మేడారం పనుల సందర్శనలో భాగంగా మంత్రి సీతక్క ముందుగా అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. అనంతరం జాతరలో జరుగుతున్న పనులను పరిశీలించారు. మేడారంలో జరుగుతున్న ప్రతి పని వద్దకు వెళ్లి అధికారుల నుంచి వివరాలు తెలుసుకోవడంతో పాటు పనులు ఎప్పటివరకు అవుతాయి. నిధులు తదితర అంశాలపై అధికారుల నుంచి సమాచారం సేకరించడంతోపాటు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. తెలంగాణ ప్రజల ఇంటి లెవెల్పు మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలు అని మంత్రి సీతక్క అన్నారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం 75 వేల కోట్ల రూపాయల నిధులతో పనులు చేపట్టిందని ఆమె చెప్పారు

అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి ఒక టీముగా జాతరలో పనులను పూర్తి చేయడంతో పాటు జాతరను విజయవంతం చేయాలని మంత్రి చెప్పారు.

జాతరకు వచ్చే భక్తులు క్రమశిక్షణతో నేర్చుకోవాలని జాతర సమయంలో భక్తులు విచ్చలవిడిగా ప్లాస్టిక్, సీసాలు, వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పడేయకుండా జాగ్రత్తలు పాటించాలని సీతక్క అన్నారు. జాతరకు వచ్చే భక్తుల సంతోషంతో పాటు అడవిలో ఉన్న ప్రజల సంతోషం కూడా అవసరమని మనం పడేసిన అనేక రకాల వ్యర్థాలతో జాతర ముగిసిన తర్వాత ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర రోగాల పాలవుతున్నారని సీతక్క అన్నారు. ఇలాంటి పరిస్థితులు బాధ్యతలు నడుచుకోవాలని సీతక్క కోరారు.

## రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన అక్రమ నియామక ఆరోపణలు

**మొదటి పేజీ తరువాయి**

ఓ మహిళను ఉద్యోగిగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నట్టుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. అదే ఏడాది జులై 27 ఆ మహిళకు నియామక పత్రం కూడా ఇచ్చినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సదరు మహిళ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఓ కీలక ప్రజాప్రతినిధి మేనల్లుడి భార్య అని ప్రచారం జరుగుతోంది. అక్రమంగా ఏఈ ఉద్యోగం సాధించిన ఆమె ఏనాడు కూడా కార్యాలయానికి రాలేదని, నెలకు రూ.1,50,000 జీతం తీసుకుని ఇంట్లోనే ఉందని అరోపణలు వచ్చాయి. ప్రభుత్వం మారాగానే ఆమె విధుల్లో చేరడంతో తోటి ఉద్యోగులు షాకైనట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఇలాంటి దొంగ నియామకాలు జెన్ కోలోనే కాకుండా పలు విభాగంగాల్లో కూడా జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ రావు స్పందించారు. బోయినపల్లి పేరుగల మహిళకు తనకు ఎలాంటి బంధుత్వం లేదని చెప్పారు. కావాలనే దీనిని బీజేపీ, కాంగ్రెస్ విస్తృత ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా తెలంగాణ జెన్‌కో సంస్థలో బోయినపల్లి ఇంటిపేరు గల మహిళను అక్రమంగా అసిస్టెంట్ ఇంజినీర్ గా నియమించారనేది చర్చనీయాంశంగా మారింది. ఇంటిపేరు ఒకటి అయింతే బంధువులు అవుతారా అని వారి ప్రశ్నించారు. ఎన్నికలు వస్తున్నవి కాబట్టే తపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వినోద్ అన్నారు. తన 20 ఏళ్ల రాజకీయంలో తాను ఏనాడు తప్పు చేయలేదని చెప్పారు. బండిసంజయ్ తనపై బిజేపి కార్యకర్తలతో దుష్ప్రాచారం చేస్తున్నారని మండిపడ్డారు.






## టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా ఐపీఎస్ కే.రమేశ

తెలంగాణ బ్యూరో, జనవరి 07 (తీన్మార్ న్యూస్తె): తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఐపీఎస్ ఆఫీసర్ కే.రమేశ్ నాయుడు నియమితులయ్యారు. ప్రస్తుతం సీఐడీ డిప్యూటీ ఐజీగా ఉన్న ఆయనను కొత్త బాధ్యతల్లో నియమిస్తూ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా ఇన్నాళ్లు టూరిజం కార్పొరేషన్‌కు ఎండీగా ఉన్న బోయిన్‌పల్లి మనోహర్‌ను అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కోడ్‌ను ఉల్లంఘించారన్న కారణంతో ఆయనపై సస్పెన్షన్ వేటు వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. రాష్ట్ర టూరిజం మంత్రి శ్రీనివాసగౌడ్‌తో కలిసి అక్టోబర్ సెకండ్ వీక్‌లో తిరుమలకు వెళ్లడాన్ని ఉదహరించింది. ఇప్పుడు కోడ్ ముగిసినా ఆయనపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన సస్పెన్షన్ వేటు ఇంకా కొనసాగుతూనే ఉంది. దీన్ని ఎత్తివేయడం రాష్ట్ర ప్రభుత్వ విచక్షణాధికారం అయినప్పటికీ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. మనోహర్‌ను ఎండీగా కొనసాగించే వ్యవహారం హైకోర్టు పరిధిలో ఉన్నందున ప్రభుత్వం ఐపీఎస్



అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం గమనార్హం. తక్షణం ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని సీఎస్ శాంతికుమారి స్పష్టం చేశారు.